కల్వకుంట్ల కవితకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న రాజుల ఆశిరెడ్డి

ఎమ్మెల్సీ కవితకు శుభాకాంక్షలు

మక్తల్ టౌన్, మార్చి 13 : శాసన మండలి సభ్యురాలు, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత పుట్టినరోజును పురస్కరించుకొని హైదరాబాద్‌లో బుధవారం బీఆర్ఎస్ నాయకుడు ఆశిరెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న వెంకటరామ్మూర్తి

వృద్ధులకు పండ్లు పంపిణీ

పాలమూరు, మార్చి 13: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పుట్టినరోజు వేడుకలు బుధవారం జిల్లా కేంద్రంలోని ఓల్డేజ్ హోంలో వెంకటరామ్మూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్యాంప్రసాద్, శ్రీనివాస్‌గుప్తా, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

బూర్గుల రామకృష్ణారావుకు ఘన నివాళి

జడ్చర్ల టౌన్, మార్చి 13 : హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు జయంతి సందర్భంగా జడ్చర్లలోని బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నివాళులర్పించారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని బూర్గుల రామకృష్ణారావు విగ్రహానికి కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పియా చిన్నమ్మ మాట్లాడారు. బూర్గుల రామకృష్ణారావు పేరుతో జడ్చర్లలో ఏర్పాటు చేసిన కళాశాలలో చదువుకున్న ఎంతో మంది విద్యార్థులు ఉన్నతస్థానాల్లో ఉన్నారన్నారు. హైదరాబాద్ రాష్ట్రానికి బూర్గుల రామకృష్ణారావు తొలి ముఖ్యమంత్రిగా పనిచేయడం ఎంతో గర్వకారణమన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, అధ్యాపకులు విజయ్‌కుమార్, సదాశివయ్య తదితరులు పాల్గొన్నారు.

కావేరమ్మపేటలో రక్తదాన శిబిరం

రక్తదానం చేస్తున్న యువకులు

జడ్చర్ల, మార్చి 13 : జడ్చర్ల మున్సిపాలిటీలోని కావేరమ్మపేటలో బుధవారం సత్య నారాయణ జ్ఞాపకార్థం రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో గోనెల సత్యం మిత్రబృందం రక్తదాన శిబిరం నిర్వహించారు. 57మంది రక్తదానం చేశారు. రక్తదాన శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ లక్ష్మి ప్రారంభించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ నటరాజ్, మాజీ సర్పంచ్ వెంకటేశం, చంద్రమౌళి, సాగర్, జగదీశ్‌చారి, కౌన్సిలర్లు కుమ్మరి రాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

తీగల్‌పల్లిలో ఎన్ఎస్ఎస్ శిబిరం

నవాబ్‌పేట, మార్చి13 : మండలంలోని తీగల్‌పల్లిలో మహబూబ్‌నగర్ ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థినులు బుధవారం ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని ప్రారంభించారు. పచ్చదనం, పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పల్లెప్రకృతి వనం సందర్శించి అక్కడ కలుపు మొక్కలు, ముళ్ల పొదలను తొలగించారు. కార్యక్రమంలో రిటైర్డ్ డీఈవో విజయ్‌కుమార్, ఎస్సై అభిషేక్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నర్మద తదితరులు పాల్గొన్నారు.

గణితంపై అవగాహన పెంపొందించుకోవాలి

సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు

పాలమూరు, మార్చి 13 : జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ జూనియర్ కళాశాలలో బుధవారం గణిత శాస్త్రవిభాగం ఆధ్వర్యంలో జాతీయ స్థాయి గణిత సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీయూ పరీక్షల నియంత్రణాధికారి రాజ్‌కుమార్ హాజరై గణితశాస్త్ర అనువర్తనాలు వివరించారు. విద్యార్థులు గణితశాస్త్రంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ మ్యాథమేటిక్స్ ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఫణీంద్ర వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం సావనీర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీ యూ ఓఎస్‌డీ మధుసూదన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ పద్మావతి, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణగౌడ్, కోఆర్డినేటర్ ఈశ్వరయ్య పాల్గొన్నారు.

సాంకేతికతతోనే అభివృద్ధి పరుగులు

సాంకేతికతతో దేశం అభివృద్ధి వేగంగా సాధిస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. పాలమూరు యూనివర్సిటీ లైబ్రరీ ఆడిటోరియంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్క్రీన్‌లలో ప్రధాని వర్చువల్ ద్వారా 'సెమీ కండక్టర్స్ ఫ్యాబ్రికేషన్ ఫెసిలిటీస్' శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగాన్ని విద్యార్థులు విన్నారు. డిజిటల్ రంగం పురోగతి చెందుతున్నదని, సెమీ కండక్టర్స్ తయారీ కోసం రూ.1.25లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించామన్నారు. అనంతరం పీయూ ఉపకులపతి లక్ష్మీకాంత్ మాట్లాడుతూ దేశం సాంకేతిక రంగంలో అభివృద్ధి చెందుతుందని, యువత అవకాశాలను అందిపుచ్చుకొని రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి, ప్రిన్సిపాళ్లు చంద్రకిరణ్, భాస్కర్, బషీర్ అహ్మద్, పరీక్షల నియంత్రణాధికారి రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణయ్య ఉన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి: డీఆర్‌డీవో

మాగనూరు, మార్చి 13: మహిళా సంఘంలో రుణాలు తీసుకొని పూర్తి చేసిన మహిళలకు మళ్లీ రుణాలు ఇచ్చి ఆర్థికంగా బలోపేతం చేయాలని డీఆర్‌డీవో రాజేశ్వరి సూచించారు. బుధవారం స్థానిక మహిళా సమాఖ్య కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో వంద రోజులు పని దినాలు పూర్తి చేసుకున్న కుటుంబంలోని మహిళలకు టైలరింగ్ ఉచిత శిక్షణ కార్యక్రమంపై మోటివేషన్ చేయాలన్నారు. పురుషులైతే సెల్ రిపేరింగ్, డిజిటల్ ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, డెయిరీ, కార్ డ్రైవింగ్, ఏసీ రిపేరింగ్‌పై శిక్షణ తీసుకోవచ్చన్నారు. అనంతరం నర్సరీని పరిశీలించి మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని ఎంపీవో నవీన్‌కు సూచించారు కార్యక్రమంలో ఏపీఎం వనిత, ఎంపీడీవో శశికళ, కార్యదర్శులు ఉన్నారు.

వ్యక్తి కిడ్నాప్ : కేసు నమోదు

బాలానగర్, మార్చి 13 : మండల కేంద్రానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి(43)ని ఐదుగురు వ్యక్తులు కిడ్నాప్ చేసిన ఘటన బుధవారం చోటుచేసుకున్నది. ఎస్సై తిరుపాజీ కథనం ప్రకారం.. మండల కేంద్రంలోని భవానీనగర్ కాలనీలో నివాసముంటున్న శ్రీకాంత్‌రెడ్డి ఇంట్లో నిద్రిస్తుండగా మంగళవారం మధ్యరాత్రి గుర్తు తెలియని 5మంది వచ్చి తలుపులు కొట్టగా, తీసిన వెంటనే శ్రీకాంత్‌రెడ్డిని తీసుకొని వెళ్లారు. బుధవారం ఉదయం పోలీస్‌స్టేషన్‌లో శ్రీకాంత్‌రెడ్డి భార్య పల్లవిరెడ్డి ఫిర్యాదు చేశారు. పోలీసులు ఇంటి వద్ద సీసీ కెమెరాలను పరిశీలించగా, పనిచేయడం లేదని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మరికల్, మార్చి 13 : మండల కేంద్రం సమీపంలోని దత్తాత్రేయ ఆలయం వద్ద బుధవారం సాయంత్రం టిప్పర్, బైక్ ఢీకొని వ్యక్తి మృతిచెందిన ఘటన చోటుచేసుకున్నది. ఎస్సై మురళి కథనం ప్రకారం.. నర్వ మండలం లంకాలకు చెందిన నర్సిములు(42) మరికల్ నుంచి స్వగ్రామానికి బైక్‌పై వెళ్తుండగా, ముందు వెళ్తున్న టిప్పర్ సడన్‌గా బ్రేక్ వేయడంతో బైక్ ఢీకొంది. ఈ ప్రమాదంలో నర్సిములుకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే స్థానికులు చికిత్స కోసం మరికల్ ప్రభుత్వ దవాఖానకు తరలించగా, అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

లోక్‌సభ ఎన్నికలకు సిద్ధం కావాలి

● మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్

మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్, మార్చి 13 : లోక్‌సభ ఎన్నికలకు సిద్ధం కావాలని మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ లోక్‌సభ ఎన్నికలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నోడల్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. బాధ్యతగా, ఎన్నికల నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని సూచించారు. 18మందిని నోడల్ అధికారులుగా నియమించినట్లు తెలిపారు. సిబ్బంది, మెటీరియల్ మేనేజ్‌మెంట్, శిక్షణ కార్యక్రమాల నిర్వహణ, ట్రాన్స్‌పోర్టు మేనేజ్‌మెంట్, కంప్యూటరైజేషన్, సైబర్ సెక్యూరిటీ, ఐటీ, స్వీప్, లా అండ్ ఆర్డర్, సెక్యూరిటీప్లాన్, ఈవీఎంల నిర్వహణ, ఎన్నికల వ్యయ పర్యవేక్షణ, బ్యాలెట్ పేపర్, పోస్టల్ బ్యాలెట్, ఈటీపీబీఎస్ కంట్రోల్ రూం, సీ విజిల్ ఫిర్యాదులు స్వీకరణ, పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల కల్పనతోపాటు తదితర అంశాలపై నోడల్ అధికారులను నియమించడం జరిగిందన్నారు.

ఎన్నికలు పకడ్బందీగా ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, అదనపు ఎస్పీ రాములు, జెడ్పీ సీఈవో రాఘవేంద్రరావు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

మహబూబ్‌నగర్ అర్బన్, మార్చి 13 : ప్రభుత్వం పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై ఆ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం పట్టణంలోని శివ మార్కండేయ ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం నాయకులు మాట్లాడారు. ఇప్పటి వరకు ఉన్న కార్పొరేషన్లు కేవలం చేనేతపై ఆధారపడి జీవించే పద్మశాలి కుటుంబాలకు మాత్రమే ఉండేవని, ఈ కార్పొరేషన్ ఏర్పాటుతో వృత్తి వెలుపల ఉన్నవారికి కూడా వర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు అనంతరాములు, శంకర్, ప్రతాప్, శ్రీకాంత్, సుకుమార్ పాల్గొన్నారు.

అపరిచితులతో అప్రమత్తంగా ఉండాలి

నారాయణపేట, మార్చి 13 : ప్రయాణికులు కొత్త వ్యక్తులు తినుబండారాలు ఇస్తే తీసుకోరాదని, అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని ఏఎస్సై శ్రీదేవి అన్నారు. బుధవారం పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ప్రయాణికులు, విద్యార్థులకు షీ టీం పోలీసులు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలు, దొంగతనాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రద్దీ ప్రదేశాల్లో దొంగతనాలు జరిగే అవకాశం ఉంటుందని, బ్యాగులు, ఇతర వస్తువులు జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. ఎవరైన వేధిస్తే షీ టీం పోలీస్ నెంబర్ 8712670398కు ఫోన్ చేయాలని, లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు.

బస్సులో నుంచి జారిపడ్డ విద్యార్థి

భూత్పూర్, మార్చి 13: పట్టణ పరిధిలోని అమిస్తాపూర్ గ్రామానికి చెందిన శివకుమార్ బుధవారం బస్సులో నుంచి జారి కిందపడ్డాడు. జిల్లా కేంద్రంలోని గాంధీ రోడ్ స్కూల్‌కు వెళ్లేందుకు నాగర్‌కర్నూల్ డిపో బస్సు ఎక్కాడు. బస్సులు ప్రయాణికులు ఎక్కువగా ఉండడంతో ఫుట్‌బోర్డుపై నిలిచి ఉండగా, బస్సు వెళ్తున్న సమయంలో జారి కిందపడ్డాడు. అతన్ని స్థానికులు జిల్లా దవాఖానకు తరలించగా కాలు విరిగిందని వైద్యులు పరీక్షించి తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి

ఊట్కూర్, మార్చి13 : రాష్ట్రవ్యాప్తంగా కస్తూర్బాగాంధీ పాఠశాలల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగులు డిప్యూటీ సీఎం మల్లుబట్టి విక్రమార్క, భారీనీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. బుధవారం మక్తల్ మండలం సంగంబండకు వచ్చిన మంత్రులకు ఈ మేరకు ఉద్యోగులు వినతి అందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలి

అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, మార్చి 13 : రానున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. బుధవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. సెక్టోరియల్ అధికారులు రూట్ మ్యాప్‌ను తయారు చేసుకోవాలన్నారు. రిసెప్షన్ కేంద్రాలకు ఎన్నికల సామగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని, మహబూబ్‌నగర్‌లో ఎన్నికల కౌంటింగ్ ఉంటుందన్నారు. ఎన్నికల పరిశీలకులు చెక్‌పోస్టులు తనిఖీ చేస్తారన్నారు. ఈనెల 28న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉంటుందన్నారు. వివిధ శాఖల అధికారులకు నిర్వహణ బాధ్యతలను అప్పగించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు మయాంక్ మిట్టల్, అశోక్‌కుమార్, ఎస్‌డీసీ రాజేందర్‌గౌడ్, జెడ్పీ సీఈవో ఉన్నారు.

హాస్టల్‌లో మౌలిక వసతులు కల్పించాలి

ఎస్సీ బాలురు, బాలికల వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో వసతి గృహాల వార్డెన్లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో ఉన్న ఎస్సీ వసతి గృహాల్లో వంట గదులు, ఫ్లోరింగ్, మరుగుదొడ్లకు మరమ్మతులు చేసి డ్రైనేజీలు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు కుల ధ్రువీకరణ పత్రాల జారీ విషయంలో జాప్యం లేకుండా సర్టిఫికెట్లను తాసీల్దార్ కార్యాలయాల నుంచి అందించాలన్నారు. సమావేశంలో ఎస్సీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి కన్యాకుమారి పాల్గొన్నారు.

ఇబ్బందులు రానీయొద్దు..

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి తగిన వసతులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ఓటర్లు ఎక్కువగా ఉండి పోలింగ్ ఆలస్యంగా జరిగే ప్రాంతాల్లో అదనంగా కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు.

మొల్లమాంబ జీవితం ఆదర్శం

బాలానగర్‌లో మొల్లమాంబ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సంఘ సభ్యులు

మహబూబ్‌నగర్ అర్బన్, మార్చి 13 : మొల్లమాంబ జీవితం అందరికీ ఆదర్శమని కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న అన్నారు. తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ జయంతి సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ గ్రీన్‌బెల్ట్‌లో ఆమె విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బుగ్గన్న మాట్లాడుతూ గతంలో ఎంతోమంది నాయకులను మొల్లమాంబ విగ్రహం ఏర్పాటు చేయాలని కోరినా పట్టించుకోలేదని, చివరకు మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మహనీయురాలు విగ్రహాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. ఇందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రవికిషన్, జడ్చర్ల కౌన్సిలర్లు లత, నవనీత, బీసీ సమాజ్ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్, రాంచంద్రయ్య, ఎల్లప్ప, రవిశేఖర్,నాగప్ప,మాసయ్య పాల్గొన్నారు.

బాలానగర్‌లో..

బాలానగర్, మార్చి 13 : మొల్లమాంబ జయంతి సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మాట్లాడుతున్న కుమ్మరి సంఘం నాయకులు

ప్రభుత్వ మెడికల్ కళాశాల ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

మెడికల్ కాలేజీ ఎదుట కార్మికుల ఆందోళన

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, మార్చి 13 : టెండర్ ఆగ్రిమెంట్, గైడ్‌లెన్స్ ప్రకారం ఏజెన్సీ కాంట్రాక్టర్ కార్మికుల సంఖ్యను భర్తీ చేయకుండా మెడికల్ కళాశాల శుభ్రత, భద్రత ఎలా సాధ్యమని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి.సురేశ్ మండిపడ్డారు. బుధవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న పారిశుధ్య, సెక్యూరిటీ కార్మికులపై సాయి సెక్యూరిటీ ఏజెన్సీ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. అలాగే ఆగ్రిమెంట్ ప్రకారం కార్మికుల సంఖ్యను పెంచాలని, పెండింగ్ వేతనం చెల్లించాలని, కార్మికుల జీతాలు, పీఎఫ్, ఈఎస్ఐ చెల్లింపుల్లో జరుగుతున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం మెడికల్ కళాశాల డైరెక్టర్ రమేశ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మెడికల్ కళాశాల కార్మికులు చిట్టెమ్మ జంగమ్మ, సత్యమ్మ, బాలమణి, దేవమ్మ, అనసూయ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

దేవరకద్ర: గోపన్‌పల్లి జెడ్పీహెచ్ఎస్‌లో ఉపాధ్యాయులైన విద్యార్థులు

దేవరకద్ర, మార్చి 13: మండలంలోని గోపన్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల కేంద్రంలోని అనూష కాన్వెంట్‌లో బుధవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బో ధించారు. గోపన్‌పల్లి పాఠశాలలో కలెక్టర్‌గా షేనజ్ బేగం, డీఈవోగా సందీప్, హెచ్ఎంగా చిత్ర, మరో 20మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని అనూష పాఠశాలలో డీఈవోగా మాదిహ, ఎంఈవోగా అలేఖ్య, ప్రిన్సిపాల్‌గా మధుసూదన్, హెచ్ఎంగా నందకిశోర్, మరో 15మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం అబ్దుల్ హక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిడుగుర్తిలో..

ఊట్కూర్, మార్చి 13 : మండలంలోని నిడుగుర్తి యూపీఎస్ ప్రధానోధ్యాయుడు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. కలెక్టర్‌గా కృష్ణార్జున్, డీఈవోగా మల్లికార్జున్, ఎంఈవోగా అలోకిత వ్యవహరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మ, సునీత, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలు సాధించాలి

మక్తల్ టౌన్, మార్చి 13 : విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని సాధించాలని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల జీహెచ్ఎం అనిల్‌గౌడ్ అన్నారు. బుధవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. అలాగే మక్తల్ మండలం భూత్పూర్ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు..

ధన్వాడలో..

ధన్వాడ, మార్చి 13 : మండల కేంద్రంలోని అక్షర టాలెంట్ స్కూల్‌లో బుధవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. కలెక్టర్‌గా ఓంకార్‌గౌడ్, ఎంఈవోగా వరుణ్‌కుమార్, హెచ్ఎంగా శ్రీనిధి, పీఈటీగాశ్రీకాంత్ వ్యవహరించారు.

పుస్తె, మెట్టెలు అందజేత

బాలానగర్, మార్చి 13 : మండలంలోని ఉడిత్యాలకు చెందిన రమేశ్ కూతురు చందన, అంజమ్మ కూతురు శివలీల వివాహం బుధవారం ఉండగా, విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్‌గౌడ్ పుస్తె, మెట్టెలు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లింగంయాదవ్, యాదయ్య, నర్సింహులు ఉన్నారు.

విద్యార్థులందరూ హాజరుకావాలి

మిడ్జిల్, మార్చి 13 : పాఠశాలకు పూర్తిస్థాయిలో విద్యార్థులు వచ్చేలా చూడాలని ఎంతోమంది అన్నారు. మండలంలోని మరల్లబావితండా పాఠశాలను బుధవారం తనిఖీ చేశారు. పాఠశాలలో 7మంది విద్యార్థులకు నలుగురు వచ్చినట్లు తెలిపారు. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని, వచ్చే విద్యా సంవత్సరం బడిబాటలో విద్యార్థుల సంఖ్య పెంచేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ధర్మన్నకుంట పరిశీలన

మరికల్, మార్చి 13 : మండల కేంద్రంలోని ధర్మన్నకుంటను బుధవారం నీటి పారుదల, రెవెన్యూ శాఖ అధికారులు పరిశీలించి ఎఫ్‌టీఎల్‌ను గుర్తించారు. ఎఫ్‌టీఎల్ ప్రకారం ధర్మన్నకుంటలో పంటలను సాగుచేసుకోవాలని అధికారులు తెలిపారు. ఎఫ్‌టీఎల్‌ను గుర్తించినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

రామలింగేశ్వరస్వామి హుండీ లెక్కింపు

కందూరులో హుండీని లెక్కిస్తున్న అధికారులు

మూసాపేట, మార్చి 13: అడ్డాకుల మండలంలోని కందూరు రామలింగేశ్వరస్వామి హుండీని దేవాదాయ శాఖ అధికారి వీణాధరి సమక్షంలో బుధవారం లెక్కించారు. రూ.4లక్షల, 77,777ల ఆదాయం వచ్చిందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజేశ్వరమ్మ, గ్రామస్తులు రవీందర్‌శర్మ, రాములు, దామోదర్‌రెడ్డి, బుచ్చన్నగౌడ్, వెంకట్రాములు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో హిందీ పోస్టులు భర్తీచేయాలి

ఊట్కూర్, మార్చి 13 : ప్రభుత్వం గురుకుల పాఠశాలల్లో హిందీ పోస్టులను భర్తీ చేయాలని గురుకుల టీజీటీ హిందీ అభ్యర్థులు నర్సింహ, రాకేశ్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గురుకుల నోటిఫికేషన్‌లో 516 హిందీ పోస్టులు భర్తీ చేస్తామని చెప్పి కేవలం 422 పోస్టులు మాత్రమే 1:1టీజీటీ ప్రొవిజినల్ హిందీ లిస్ట్ ప్రకటించి మిగితా 94పోస్టులు ఖాళీగా ఉంచారన్నారు. దీని వల్ల 1:2లో ఎంపికైన అభ్యర్థులకు నష్టం జరుగుతుందన్నారు. అధికారులు మెరిట్‌లో ఉన్న అభ్యర్థులకే మిగితా పోస్టులు భర్తీ చేయాలని కోరారు. సమావేశంలో రాధాకిషన్, నరేశ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అటవీశాఖ అధికారులకు జింక అప్పగింత

మరికల్, మార్చి 13 : మండల కేంద్రంలో గస్తీ నిర్వహిస్తున్న పోలీసులకు రోడ్డుపై జింకపిల్ల కనిపించడంతో బుధవారం అటవీశాఖ అధికారులకు అప్పగించినట్లు ఏఎస్సై శంకరయ్యచారి తెలిపారు.

కొత్తపల్లి పోలింగ్ కేంద్రం పరిశీలన

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తాసీల్దార్ సతీశ్‌కుమార్

మాగనూరు, మార్చి 13 :పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మండలంలోని కొత్తపల్లి పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్‌ను తాసీల్దార్ సతీశ్‌కుమార్ బుధవారం పరిశీలించారు. అవసరమైన వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీశైలం, హెచ్ఎం దుబ్బన్న పాల్గొన్నారు.

15న ఫుట్‌బాల్ జట్ల ఎంపికలు

మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 13 : చత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పుట్‌లో నిర్వహించనున్న స్వామి వివేకానంద అండర్-20 పుట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనే తెలంగాణ రాష్ట్ర క్రీడాకారుల ఎంపికలు ఈనెల 15వ తేదీన స్థానిక బాలుర కళాశాల మైదానంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ భానుకిరణ్ ప్రకటనలో పేర్కొన్నారు. 01-01-2005 నుంచి 31-12-2007 మధ్య జన్మించిన వార్డు ఎంపికలకు అర్హులని పేర్కొన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా క్రీడాకారులు (వనపర్తి జిల్లా మినహా) శుక్రవారం సాయంత్రం 3గంటలకు ఒరిజనల్ జనన ధ్రువపత్రం, ఆధార్‌తో హాజరుకావాలని కోరారు. మరింత సమాచారం కోసం 93964 39663 ఫోన్‌నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

బ్యాడ్మింటన్, షటిల్ సాధనకు దరఖాస్తులు

మహబూబ్‌నగర్‌టౌన్, మార్చి 13 : జిల్లా కేంద్రంలోని